తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం
12 ఏప్రిల్ 2026
పేజీలు : 8

అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి
ప్రభుత్వం కట్టుబడి ఉంది

○ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

○అంగనవాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ ○ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమ ప్రారంభోత్సవం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 11 (జనంసాక్షి): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అధ్యక్షతన పోషణ్ పక్వాడా కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని అంగనవాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల అంగనవాడి టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 1840 అంగనవాడి కేంద్రాలు ఉండగా అందులో 501 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న 501 అంగనవాడి కేంద్రాలను శాశ్వత ప్రాతిపదికన త్వరలోనే నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా మిగతా 2లో

ఘనంగా భువనగిరిలో ప్రజా పాలన ప్రగతి ర్యాలీ

వెయ్యి మందితో అవగాహన కార్యక్రమం

వార్తా లోపలి పేజీలో

కోదాడ బైపాస్‌పై ఘోర ప్రమాదం

○లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు, 16 మందికి గాయాలు

కోదాడ,(జనంసాక్షి): కోదాడ బైపాస్ వద్ద శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 16 మంది ప్రయాణికులు గాయ పడ్డారు. హైదరాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరుకు వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు జాతీయ రహదారి 65పై కోదాడ బైపాస్ సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 46 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు వారిని వెంటనే చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిద్రమత్తులోకి జారడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు మెయిన్ డోర్ తెరుచుకోకపోవడంతో, ప్రయాణికులు ఎమర్జెన్సీ విండోలను పగులగొట్టుకుని ప్రాణాలు రక్షించుకున్నారు. స్థానికులు మరియు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను రక్షించి, జెసిబి సహాయంతో లారీలో ఇరుక్కుపోయిన బస్సు క్యాబిన్‌ను బయటకు తీశారు.

ఆదివాసి న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకు వినతి

భద్రాచలం ఏప్రిల్ 11 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి న్యాయ కళాశాలను ఏర్పాటు చేసి, వెంకటాపురం చిరుతపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను అప్ గ్రేట్ చేసి గురుకులం కళాశాలగా ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు జి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాయం సత్యనారాయణ, పూనెం సాయి దొర లు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. శుక్రవారం జరిగిన భద్రాచలం ఆదివాసీల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి విద్యార్థుల కోసం ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న చిరుతపల్లి 1 ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశా లను అప్ గ్రేడ్ చేసి గురుకుల కళాశాల ఏర్పాటు చేయాలని సీతక్కను కోరారు. ఇంటర్మీడియట్ లేకపోవడంతో ఆదివాసి బాలికలు 10వ తరగతి వరకే చదువుతున్నారని ఆ తర్వాత చదువుకు దూరం అవుతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. భద్రా చలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు ఇస్తే అధివాసి విద్యార్థులు ఆదివాసి చట్టాలపై భూమి చట్టాలపై అవగాహన ఉంటుందని మంత్రికి వివరించినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

○ కల్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కులు పంపిణీ ○ ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ ఏప్రిల్ 11(జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బూర్గంపహాడ్ మండల కేంద్రంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. బూర్గంపహాడ్ మండలం లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన కల్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తొలుత బూర్గంపహాడ్ లోని రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్కూల్ యాజమాన్యం పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా బూర్గంపహాడ్ పంచాయతీ గౌతాపురంలో తల్లపురెడ్డి నాగేశ్వరి, నీరుడు రమణ లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్ల జీతభత్యాల పెంపుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా ఒక స్పష్టమైన ప్రణాళిక రూపొందించి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి అవలంబించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అంగన్వాడీల సంక్షేమం కోసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అందజేయడం జరుగుతుందని, గత ప్రభుత్వ హయాంలో రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రభుత్వం ఒక కొత్త జీవో తెచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేవిధంగా కృషి చేసిందని, ఆ ఘనత రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు దక్కుతుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. దీనివల్ల గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో త్వరగా నమోదు చేయవచ్చు అని, అంగనవాడి టీచర్ల పని భారం తగ్గించడానికి ప్రభుత్వ మొగ్గు చూపిందని, గతంలో అంగనవాడి టీచర్లు వారి కేంద్ర పరిధిలో నమోదైన లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను సుమారు 16 రిజిస్టర్లలో నమోదు చేయాల్సి ఉండగా వారి పని భారం తగ్గించి కాలానుగుణంగా అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు ప్రభుత్వం అందజేసిందని, క్షేత్రస్థాయిలో అంగనవాడి టీచర్లు కేంద్రాలలో నమోదైన గర్భిణీలు, బాలింతలు పిల్లలకు సరైన సమయంలో సరైన పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో అంగనవాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను విస్తృతపరిచి అన్ని శాఖల సమన్వయంతో పారదర్శకతతో కూడిన సేవలు అందించాలని, పోషణ లోప రహిత జిల్లాగా ఖమ్మం జిల్లా పేరు పొందాలని,టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ వల్ల డేటా సేకరణ, నివేదికల పంపిణీ మరియు లబ్ధిదారుల వివరాల నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము ప్రాజెక్టు, సెక్టార్ మరియు అంగనవాడి కేంద్ర స్థాయిలో పౌష్టికాహార విలువలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, ఈ 15 రోజులు నిర్వహించే రోజు వారి కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను, గ్రామ పెద్దలను, గర్భిణీలును బాలింతలను భాగస్వామ్యం చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలతో పాటు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులపై నివేదిక అందజేయడం జరుగుతుందని ,దాని అనుగుణంగా భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు. ప్రతినెల మొదటి వారంలో అంగనవాడి కేంద్రాలలో నమోదైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎత్తు బరువులు తూచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా అప్లికేషన్లలో నమోదు చేసినట్లయితే అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం అనేది సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించడం జరుగుతుందని, దాని ద్వారా స్థానిక వైద్యాధికారుల సూచనల మేరకు న్యూట్రిషన్ రిహాబిటేషన్ సెంటర్ కు సిఫార్సు చేసి ప్రత్యేక పర్యవేక్షణ ఆ యొక్క పిల్లలపై పెట్టి సాధారణ స్థితికి వచ్చేవరకు అంగనవాడి టీచర్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పోషణ మాసం నిర్వహణ, పోషణ పక్వాడ నిర్వహణ, తల్లిపాల

వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమే కాకుండా ఆ యొక్క వివరాలు మరియు ఆ ఫోటోలు ప్రభుత్వానికి అందజేయడంలో రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉండడం గర్వించదగ్గ విషయమని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి టీచర్లు ,హెల్పర్లు కేంద్రానికి వచ్చే లబ్ధిదారులకు పారదర్శకతతో కూడిన సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈరోజు అంగనవాడి టీచర్ల స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండు కోట్ల మూడు లక్షల 50 వేల రూపాయల విలువైన అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులకు నాణ్యత మరియు పారదర్శకత తో కూడిన సేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎడిషన్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రామసాయం నరేష్ రెడ్డి, సిడిపివోలు, ఏసిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొనడం జరిగింది.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, డీటీ సమ్మయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, నాయకులు, కైపు శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, భజన ప్రసాద్, చిప్పా రాజు, ఇంగువ రమేష్, గుద్దేటి ప్రవీణ్ కుమార్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లా వెంకటనారాయణ, నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, గోధుమపిండి ఇస్తామని వృద్ధురాలిని బెదిరించిన దుండగులు

బూర్గంపహాడ్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- వృద్ధురాలిని గోధుమపిండి, బియ్యం ఇస్తామని బెదిరించి మెడలో బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించి పరారైన సంఘటన శనివారం మండలంలోని జింకలగూడెం సమీపంలో జరిగింది. దీనికి సంబంధించి పాల్వంచ సీఐ సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లోని కుక్కునూరు మండలం వేలేరుకు చెందిన వృద్ధురాలిని ఏ కొండూరు మండలం ఏ కొండూరు తండాకు చెందిన మురళినాయక్ అనే వ్యక్తి తన స్నేహితుడైన కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి ద్విచక్రవాహనంపై వచ్చి బూర్గంపహాడ్ లో ఉచితంగా బియ్యం, గోధుమపిండి ఇప్పిస్తామని చెప్పి వాహనంపై ఎక్కించుకుని జింకలగూడెం దాటిన నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో ఆమెను బెదిరించి మెడలో ఉన్న బంగారు ఆభరణాలతో పాటు వెండి ఆభరణాలు, రూ.3వేల నగదు, సెల్ఫోన్ దొంగిలించి పరారయ్యారు. ఈ సంఘటనకు పాల్పడిన బానావత్ మురళీనాయక్ ను పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద దొంగిలించిన బంగారు ఆభరణాలు, చెవిదిద్దులు, వెండి పట్టీలు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్కు తరలించామని, మరో వ్యక్తి కొప్పుల వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

పురుగుమందు త్రాగి వ్యక్తి మృతి

బూర్గంపహాడ్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుటుంబకలహా లతో వ్యక్తి పురుగుమందు త్రాగి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్డు సమీపంలోని సందెళ్ల రామాపురంలో జరిగినది. దీనికి సంబంధించి అదనపు ఎస్ ఐ నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం... పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామానికి చెందిన నూనె వినయ్ కుమార్(25) కుటుంబకలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది శుక్రవారం రాత్రి మణుగూరు క్రాస్ రోడ్డులోని సందెళ్ల రామాపురం సమీపంలో పురుగుమందు తాగి మృతిచెందాడు. మృతుని తల్లి నూనె వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

ధాన్యం మిర్యాలగూడ మిల్లులకు తరలింపు

మాడుగులపల్లి, ఏప్రిల్ 11(జనం సాక్షి):

మండల పరిధిలోని ఇందుగుల గ్రామంలో తిప్పర్తి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మండల గిర్దావర్ శ్యామ్, జీపీఓ పెద్దమాం శ్రీనివాస్ సంయుక్తంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు కేంద్రంలోని ధాన్యం నిల్వలను, తూకం ప్రక్రియను పరిశీలించారు అనంతరం కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఉండేందుకు వెంటనే మూడు లారీలలో ధాన్యాన్ని లోడ్ చేయించి, దిగుమతి నిమిత్తం మిర్యాలగూడలోని రైస్ మిల్లులకు పంపించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాటేపల్లిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రిబ్బన్ కట్ చేసిన ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య

రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

మోటకొండూరు, ఏప్రిల్ 11 (జనం సాక్షి):

రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం.. అన్నదాతలు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి (ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మండల అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని, తూకం విషయంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. తమ నియోజకవర్గ రైతులకు కష్టాలు లేకుండా చేస్తున్న ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో ఇందిరా,సబ్ రిజిస్టర్ తాసిల్దార్ రాజేంద్రప్రసాద్, ఏవో మాధవి లత, డి సి ఎస్ ఓ రోజా రాణి,మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,సర్పంచ్ లు జయమ్మ మదార్ గౌడ్, భూమండ్ల జయమ్మ శ్రీనివాస్,ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,డి టి సి ఎస్ నర్సింగరావు, ఏ పీ ఎం ఆనంద్, సీ సీ లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య,మహిళా సంఘం అధ్యక్షురాలు ఎమ్మే కీర్తన,పచ్చిమట్ల లతశ్రీ, పచ్చిమట్ల కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

సూర్యాపేట(జనంసాక్షి):

జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ మెయిన్ రోడ్డులో గల ఆల్ఫా బెడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం జె ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.చిన్నారుల ప్రతిభను వెలికితీసేలా ఏర్పాటు చేసిన ఈ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఖమ్మంపాటి భిక్షపతి గౌడ్, డైరెక్టర్ ఖమ్మంపాటి సంధ్య, బ్రాంచ్ హెడ్ మాధవి పాల్గొని విద్యార్థులను అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు.తల్లిదండ్రులు పిల్లల చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ వెంకటనారాయణ గౌడ్, మద్దిరాల ఎస్సై వీరన్న, సూర్యాపేట టూ టౌన్ ఎస్సై శివతేజ, రిటైర్డ్ హెడ్మాస్టర్ రామతార, భూక్యా మహేష్, చిక్కుల శేఖర్, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి రామ నరసయ్య, ఎస్‌విఎన్ స్కూల్ కరస్పాండెంట్ జగన్ పాల్గొని చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లు, మెడల్స్,జి స్టార్ అవార్డులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు, నిర్వాహకులు చేసిన కృషిని అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి

తిరుమలాయపాలెం ఏప్రిల్ 11 (జనంసాక్షి):
మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన మహోన్నత సామాజిక పోరాటాలను స్మరించుకోవడం ఎంతో గౌరవమని బీఎస్పీ పాలేరు డివిజన్ కన్వీనర్ విన్నపం రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు. ఆయన కాలంలో సమాజం కులవ్యవస్థ, అణచివేత, అసమానతలతో నిండి ఉండేది. , దళితులు, మహిళలు తీవ్రంగా అన్యాయాలకు గురయ్యేవారు. పూలే గారు ధైర్యంగా ముందుకు వచ్చి సమాజంలో మార్పు కోసం పోరాటం ప్రారంభించారు. ఆయన చూపిన మార్గం నేటికీ సమానత్వం, న్యాయం, మానవత్వం కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ దిక్సూచి. మహాత్మ పూలే ఆలోచనలు, పోరాటాలు నేటి తరానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఆయన ఆశయాలను సాధించడం ద్వారా మాత్రమే సమానత్వ సమాజాన్ని నిర్మించగలం. ఈ కార్యక్రమం లో బహుజనులు గంటా కృష్ణ, చీమ భూపాల్,నాగేశ్వరావు, పూలే, వెంకట్ తదితరులు,

పాల్గొన్నారు.

మహనీయుడికి ఘనంగా 199 వ జయంతి ఉత్సవాలు

జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన గుడిపల్లి ఎస్ఐ నరసింహులు

పి.ఏ.పల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి)
గుడిపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం తరఫున మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన అనంతరం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలను స్థానిక ఎస్సై బి.నరసింహులు గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,మొపూరి ఆంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,ఎంపిటిసి సభ్యులు చిలుకూరి భద్రయ్య, ఘనపురం వెంకటేశ్వర్లు,వడ్లపల్లి చంద్రారెడ్డి నాయకులు బోయ సుధాకర్ రెడ్డి,ఇటీకాల జగన్మోహన్ రెడ్డి,సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి గున్రెడ్డి జనర్ధన్ రెడ్డి,అర్వపల్లి వెంకటయ్య, రవీందరరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్,ఉప సర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య, బిక్షపతి, రాంబాబు, సత్యనారాయణ బోడ లక్ష్మమ్మ,యర్ర విష్ణు,బోడ రమేష్,గణపురం సైదులు,మహేష్,యాదయ్య జానపాటి వెంకటయ్య,యర్ర సైదులు,బోడ నాగరాజు,యర్ర వంశీ కత్తుల రమేష్ వట్టేపు శ్రీను వడ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి ముండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

చండూరు, ఏప్రిల్ 11 (జనంసాక్షి): చండూరు మున్సిపాలిటీ లోని సన్ షైన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న , ప్రీ ప్రైమరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రైమరీ విద్యాభ్యాసాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతుంది కావున వారు ప్రైమరీ విద్యా స్థాయిలోనే క్రమశిక్షణ ఆలోచన విధానం నడవడిక అదేవిధంగా చదువులోనూ ముందంజలో ఉంటూ సన్ షైన్ పాఠశాల యొక్క పేరును దినదినాభివృద్ధి చేయాలని అదేవిధంగా వారి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను అందుకోవాలని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ ద్వారా ఒక నూతన ఒరవడిని సృష్టించి విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్మాణం గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా మా ప్రీ ప్రైమరీ విద్యను మధుర జ్ఞాపకాలతో పూర్తిచేసే విధంగా సహకరించిన టీచర్లకు కరస్పాండెంట్ కి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న , ప్రిన్సిపాల్ రవికాంత్ కార్యక్రమ నిర్వాహకులు రమేష్ సార్, లతీఫ్ పాషా , ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాసాదానకై పనిచెయ్యాలి

దేవరకొండ, ఏప్రిల్ 11(జనంసాక్షి)
మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని దేవరకొండ మండల న్యాయ సేవా అధికారి స్వస్థ చైర్ పర్సన్ కే అనిత తెలిపారు. శనివారం స్థానిక కోర్ట్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత సామాజిక విప్లవ పితామహుడు జ్యోతిరావు పూలే శాసనసభ్యులు మందుల సామేలు

తుంగతుర్తి ఏప్రిల్ 11 (జనంసాక్షి)

అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, శనివారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా విద్యా మరియు సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు, స్వాతంత్రానికి మునుపే బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపి చదువు ఒక్కటే అని చాటి చెప్పి విద్యా బోధన చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే అని అన్నారు,ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సొసైటీ చైర్మన్ గురపాటి సైదులు, గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా కళకోట్ల మల్లేష్, చిలుకల వెంకన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్, నాయకులు రేగటి రవి, దాసరి శ్రీను, ఉప్పుల రాంబాబు, గంగరాజు, సుంకర్ జనార్ధన్,మాచర్ల అనిల్, కొండరాజు, తో పాటు పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

నేరేడుచర్ల (జనంసాక్షి)

సామాజిక విప్లవకారుడు జ్యోతి రావు పూలే అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్ల లో జ్యోతిరావు పూలే 199వ జయంతిని ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని ఎండగట్టి సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, అంబేద్కర్ రాపోలు నవీన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ ,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ,బత్తిని శ్రీనివాసు గౌడ్, గొర్రె శ్రీనివాస యాదవ్ ,ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం నాయకుడు ఆవిరెనీడ్ల గురవయ్య, పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

ఖమ్మం, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
బహుజనుల విద్యాప్రదాత, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 119వ జయంతిని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీవో భవనంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొండపల్లి శేషు ప్రసాద్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా మోదుగు వేలాద్రి మాట్లాడుతూ మహిళల విద్యకు ప్రాధాన్యతనిచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, మేకల గోపాలకృష్ణ, ఎన్. శ్రీనివాసరావు, భాస్కర్, భగవాన్ నాయక్, తాజుద్దీన్, ఫణి కుమార్,తిరుపతిరావు, క్రిష్ణ కిరీటి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

భద్రాచలం ఏప్రిల్ 11 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం టిఎస్ యుటిఎఫ్ డివిజన్ విభాగం తరఫున మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి సీనియర్ నాయకులు పి విజయబాబు, కొమరం శ్రీనివాస్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక పునర్జీవ పతాక జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు, కోశాధికారి ఎస్ ఆశాలత, ఉపాధ్యక్షులు కే ఎం కరుణకుమార్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కే సైదులు, సీనియర్ నాయకులు జి.రామచంద్ర రావు, జి వెంకటేశ్వర్లు, సంస్కృతిక కమిటీ కన్వీనర్ పి భారతి, బూర్గంపహాడ్ మండల బాధ్యులు రామకృష్ణ, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

కోదాడ టౌన్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)
పూలే జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి నిర్వహణ కమిటీ కన్వీనర్ పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ,సుధీర్,మాజీ సర్పంచ్ పారా సీతయ్య, అన్ని పార్టీల నాయకులు,ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మార్పు, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహిళోద్ధరణకు ఆయన చేసిన సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ ప్రసాద్,ఏపూరి రాజు మాదిగ, చింతా బాబు మాదిగ,సైదా నాయక్,వాల్యా నాయక్, చైతన్య నాయక్, రాజు నాయక్,ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య,సంగిశెట్టి గోపాల్,గుండు పంగు రమేష్, పిడతల శ్రీను,చింతలపాటి శ్రీను,కాంపాటి శ్రీను, బాగ్దాద్,పంది తిరపయ్య,భాజాన్,మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు బిసి,ఎస్సీ,ఎస్టి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుక

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి): విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే అన్ని అంశాలపై అవగాహన పెంపొందించు కోవాలని శ్రీకృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ కట్టా వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ నుండి అయిదవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్, సర్టిఫికెట్ల ప్రధానం చేస్తూ విద్యార్థుల ప్రగతిని గుర్తిస్తూ తదుపరి తరగతులకు వెళ్తున్న వారికి ప్రోత్సాహకంగా కాన్వకేషన్ లేదా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదన్నారు. మా పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విధార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఐఐటి, నీట్ ఫౌండేషన్ ద్వారా చిన్నప్పటి నుండే శిక్షణ ఇస్తున్నామన్నారు. అత్యాధునిక భవన వసతులు, సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పిస్తూ తల్లితండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రాడ్యుయేషన్ ప్రధానోత్సవాన్ని చూసి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్ ఫుడ్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి): కొండమల్లేపల్లి పట్టణంలో ఫాస్ట్ ఫుడ్ యూనియన్ సమిష్టి నిర్ణయం అందరి ఏకాభిప్రాయంతో నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఫాస్ట్ ఫుడ్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా గోరియా నాయక్, ఉపాధ్యక్షుడిగా ఎలిమినేటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్వి అరవింద్, కోశాధికారిగా యాదయ్య, కార్యవర్గ సభ్యులుగా రతన్, మాత్రు, శేఖర్, మల్లేష్, శ్రీరాములు, శివ, తరుణ్, రాంసింగ్, గోపి నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు, కష్టమర్లకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారం మంచి సేవలు అందించడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఫాస్ట్ ఫుడ్ యూనియన్ ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఫాస్ట్ ఫుడ్స్ ఆరోగ్యానికి మంచిదని మనందరికీ తెలుసని అయితే ఫాస్ట్‌ఫుడ్స్‌నే చిన్న చిన్న మార్పులతో ఆరోగ్యకరమైన ఆహారంగా తింటే శరీరానికి పోషకాలు అందడమే కాదు ఫాస్ట్‌ఫుడ్స్ తినాలన్న కోరిక కూడా తీరుతుందన్నారు. హెల్తీ ఫాస్ట్ ఫుడ్ ద్వారా శరీరానికి సమతులాహారం అందుతుందన్నారు. ఆహారం జీవం ఉన్న ప్రతి జీవికి అత్యవసరమైనదని పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు, ఖనిజలవణాలు పీచుపదార్థాలు, రోగనిరోధక శక్తికి కావలసిన విటమిన్లు, శరీర పోషణకు రక్షణకు హెల్తీ ఫాస్ట్ ఫుడ్ ఎంతో మేలు చేస్తుందన్నారు. ఇకముందు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు ఎటువంటి కల్తీ లేని ఫాస్ట్ ఫుడ్ అహారాలను ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఫుడ్ సెక్యూరిటీ అధికారుల నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు కష్టమర్లకు ఆరోగ్యకరమైన హెల్తీ ఫాస్ట్ ఫుడ్ అందించాలని తీర్మానించుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మహిళా రిజర్వేషన్లలో రోస్టర్ విధానం తప్పనిసరి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మిర్యాల శ్రీనివాస్ డిమాండ్

భువనగిరి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) మహిళా చట్టసభ రిజర్వేషన్లలో సామాజిక న్యాయం సాధించాలంటే రోస్టర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. దేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం స్వాగతించదగ్గ పరిణామమేనని పేర్కొన్న ఆయన, ఆ రిజర్వేషన్లు అన్ని వర్గాల మహిళలకు సమానంగా అందేలా రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. లేకపోతే అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతూ, అణగారిన వర్గాలకు న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు. శతాబ్ద కాలంగా కొనసాగుతున్న సామాజిక అసమానతల వల్ల బీసీ వర్గాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన మిర్యాల శ్రీనివాస్, చట్టసభల్లో బీసీలకు కనీసం 50 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుజ్జ పవన్ కుమార్, రాళ్లబండి వనజ వెంకటాచారి, నమిల శివ, నల్లమాస రాజు గౌడ్, మోహన్ వెంకటేష్, దేశ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి): కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాదు రోడ్డులోని పసునూరి రంగారెడ్డి కాంప్లెక్స్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం చౌరస్తా కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు, ప్రయాణికులు, డ్రైవర్లు, వ్యాపారులు వచ్చిపోతుంటారని రద్దీగా ఉండే పట్టణంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే సేవా సంస్థలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు ఈ సందర్భంగా సహకరించిన దాతల ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, ఏరుకొండ రాము, కూన బానుచందర్, విప్పలపల్లి జితేందర్, ముచ్చర్ల కర్ణాకర్, ఊరే నరేష్, అందుగుల వెంకటేష్, సైదులు, రవికుమార్, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, పిల్లి కృష్ణ యాదవ్, సదానంద్, విప్పలపల్లి నరేష్, సురేందర్ రెడ్డి, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, ఆలంపల్లి విజయ్, అందుగుల పరమేష్, వస్కుల యాదయ్య, కాశయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

శెట్టిపాలెం గ్రామంలో అమానవీయ ఘటన,

ఏడేళ్లుగా బాలికపై అఘాయిత్యం

పాక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

జనంసాక్షి,మిర్యాలగూడ: వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. మైనర్ బాలికను సమీప బందువు లోబరుచుకొని ఏడేళ్లుగా అఘాయిత్యానికి పాల్పడుతూ పెళ్లి చేసుకోవద్దని వేధిస్తుండగా విసిగిపోయిన బాలిక తల్లిదండ్రులకు తెలియజేయగా వారు పోలీస్ లను అశ్రయించగా పోలీసులు అతనిపై పొక్సో కేసును నమోదు చేయడం జరిగింది. మిర్యాలగూడ రూరల్ సిఐ పి ఎన్ డి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మాడుగుల పల్లి మండలానికి చెందిన ఓ కుటుంబం గత కొన్ని ఏళ్లు గా ఉపాధి కోసం ఉపాధి కోసం హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. వారు వారి కుమార్తెను దామరచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉంచి చదివించడం జరిగింది. ఆ సమయం లో శెట్టిపాలెం గ్రామానికి చెందిన తమ సమీప బంధువు కోడిరెక్క నాగేందర్ ను ప్రతి ఆదివారం ఆ బాలికను చూసిరావడానికి పాఠశాల వద్దకు పంపించే వారు పాఠశాల వద్దకు ప్రతి ఆదివారం వెళ్లిన అతను ఆ బాలికను 8 వ తరగతి లో ఉండగానే బలవంతంగా లోబరుచుకున్నాడు. అప్పటినుండి పలుమార్లు ఆమె పై అ ఘాయిత్యానికి పాల్పడ్డాడు. పాఠశాల చదువు అయిపోగానే ఆ బాలిక హైదరాబాద్ లో ఉంటున్న తల్లి దండ్రులు వద్దకు వెళ్లి అక్కడే ఉన్నత చదువులు చదువుకుంటోంది ఈ క్రమంలో నిందితుడు ఆమెను తనతోనే ఉండాలని,వివాహం చేసుకోవద్దని వేధిస్తుండటంతో బాలిక తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది తల్లిదండ్రులు హైదరాబాదులోనే ఎల్బీనగర్ పోలీసులను ఆశ్రయించగా వారు నల్లగొండ జిల్లా వేములపల్లి స్టేషన్ కి కేసును బదిలీ చేయడం జరిగింది కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీస్ లు నిందితుడి పై పోక్సో కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ కి పంపినట్లు సిఐ వివరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా, జనంసాక్షి ఏప్రిల్ 11: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి అన్నారు శనివారం నాడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో మిర్యాలగూడ రోడ్డు మెయిన్ రోడ్డు చుట్టుపక్కల మట్టి కుప్పలు, రాళ్లు, చెత్తాచెదారాన్ని శానిటేషన్ సిబ్బందితో పరిశుభ్రం చేయించారు. పర్యవేక్షణలో భాగంగా చైర్మన్ చంద్రారెడ్డి స్థానికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉన్నట్లయితే ఎలాంటి రోగాలు దరి చేరవని తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలు పూర్తిగా శుభ్రంగా మారాయి. మున్సిపాలిటీ సిబ్బంది కృషి ప్రశంసించారు.

ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 11 (జనంసాక్షి): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం కరస్పాండెంట్ కట్ల వనజ భాస్కరాచారి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరయ్యారు. వార్షికోత్సవ కార్యక్రమంలో పిల్లలచే సాంస్కృతి కార్యక్రమాలు, ఆటపాటలు తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ స్కూల్లో ఎంతోమంది విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించి ఉన్నంత స్థాయిలో ఉన్నారని, ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సర్పంచిని, కట్ల భాస్కరాచారి దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసి విద్యాసాగర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా భువనగిరిలో ప్రజా పాలన ప్రగతి ర్యాలీ

వెయ్యి మందితో అవగాహన కార్యక్రమం

భువనగిరి, ఏప్రిల్ 11 (జనంసాక్షి)
ప్రజా పాలన?ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం భువనగిరిలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు సాయిబాబా టెంపుల్ నుంచి ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో అధికారుల నుంచి విద్యార్థుల వరకు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ (డ్రగ్స్ కంట్రోలర్) వి. రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నోడల్ అధికారి, డీఎంహెచ్‌వో డా. మనోహర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ఈగల్ టీమ్ ఆఖ సైదులు, జీజీహెచ్ ఖీఓ డా. కిరణ్, వివేకానంద ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. హేమమాలిని పాల్గొని అవగాహన కల్పించారు. యాదాద్రి జిల్లా కెమిస్ట్ ఉ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరందాస్ ధనుంజయ, జిల్లా సెక్రటరీ కుక్కుట భాస్కర్, ట్రెజరర్ కొండూరు భాస్కర్ సహా వివిధ మండలాల అసోసియేషన్ సభ్యులు సుమారు 300 మంది హాజరయ్యారు. అదేవిధంగా వివేకానంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొనడంతో మొత్తం వెయ్యి మందికి పైగా ఈ ర్యాలీలో పాల్గొని ప్రజల్లో అవగాహన పెంపొందించారు. కార్యక్రమం ద్వారా ప్రజా పాలన ప్రణాళిక లక్ష్యాలను ప్రజలకు వివరించి, సమాజంలో చైతన్యం తీసుకురావడంపై దృష్టి సారించారు.

నిరుద్యోగ సమస్యపై పి.వై.ఎల్ ఆందోళన

- జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి
- పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్
- జిల్లా కోశాధికారి పగడాల శివ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి):
ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) 9వ జిల్లా మహాసభలను ఈనెల 21న భూదాన్ పోచంపల్లిలోని కె.పి. రమాదేవి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మహాసభల కరపత్రాన్ని శనివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా కోశాధికారి పగడాల శివ మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో ఆలస్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలకు యువత, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, గోరుగంటి ముత్యాలు, పోతగల నరసింహ, ఆకుల కృష్ణ, పెద్దల మల్లేశం, కొత్త బాబు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులను కొనసాగించాలి:అతిథి అధ్యాపక సంఘం

దేవరకొండ, ఏప్రిల్ 11(జనంసాక్షి): ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో పని చేస్తున్న అతిథి అధ్యాపకులు తమ సర్వీసును వచ్చే విద్యా సంవత్సరానికి (2026-27) లో కూడా కొనసాగించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అతిథి అధ్యాపక సంఘం అధ్యక్షులు బి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మా అతిథి అధ్యాపకులకు నెలకు రూపాయలు 50 వేల వేతనంతో పాటు 12 నెలల కన్సాలిడేట్ జీతాన్ని చెల్లించి ప్రతి సంవత్సరం ఆటో రెన్యువల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అతిథి అధ్యాపక సంఘం ఉపాధ్యక్షులు ఉ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ శ్రీను కోశాధికారి పి.కొండల్, కార్యదర్శి ఎం.జగపతిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. శ్రీనివాస్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దు

- మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి
- విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ఔషధ నియంత్రణ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ, నిబంధనల బలోపేత దినోత్సవం యొక్క ర్యాలీని శనివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద డిఎంహెచ్ఓ డాక్టర్ పి.వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పద్మశాలి భవన్ లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జరిగిన ఆరోగ్య వారంలో అవగాహనర్యాలీలు, సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి, అవగాహన పెంచడానికి, నివారణ చర్యలను బలపరచడానికి అన్ని ప్రభుత్వ శాఖలు, సమాజం తమ వంతు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త భారతీ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యున్నతికి, ఉన్నత చదువుల కొరకు పట్టణ ప్రాంతాలకు పంపినప్పుడు దూరాలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సూర్యాపేటలో మానసిక వైద్య చికిత్స కేంద్రం నిపుణులచే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి మానసిక ఒత్తిడి, సంఘర్షణ ఉన్న వైద్య నిపుణుల సలహా, సూచనలు పాటించాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ వైద్యుని ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏ మెడికల్ షాప్ మందులు ఇవ్వరాదని అన్నారు. యాంటీ బయాటిక్స్ వాడకం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాడాలని పేర్కొన్నారు. ఈగల్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్ టెస్ట్ లో 200 పాజిటివ్ వచ్చాయని, మానసిక, కుటుంబ సమస్యల వలన కొకైన్, తంబాకు, గుట్కా డ్రగ్స్ వాటికి బానిసలవుతున్నారని తెలిపారు. విద్యార్థిగా ఉన్నప్పుడు డ్రగ్స్ తీసుకుని కేసులు నమోదైతే, భవిష్యత్తు ఆగమ్యగోచరం అవుతుందన్నారు. వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల హెచ్ఓడీలు,డాక్టర్ వివాసవన్, టౌన్ సీఐ వెంకటయ్య, వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్, డిప్యూటీ డెమో సంజీవ్ రెడ్డి, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యకులు యామా ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు పెండెం విజయ్, ఫార్మాసూటికల్స్ అధ్యక్షుడు ముషం హరి, కృష్ణమూర్తి, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా పరిధిలో బదిలీ సిబ్బందికి సన్మానం

నూతనంగా వచ్చిన వారికి స్వాగతం

హాలియా, ఏప్రిల్ 11 జనం సాక్షి:
హాలియా పరిధిలో జరిగిన సాధారణ బదిలీల సందర్భంగా బదిలీ అయిన పోలీసు సిబ్బందికి గౌరవార్థం శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు సన్మానించారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి హాలియా పరిధికి బదిలీపై వచ్చిన సిబ్బందికి హృదయపూర్వక స్వాగతం పలికారు.

సన్మానితుల వివరాలు..
నిడమనూరు పోలీస్ స్టేషన్: హనుమ నాయక్ (కానిస్టేబుల్), త్రిపురారం పోలీస్ స్టేషన్: వెంకటేశ్వర్లు (హెడ్ కానిస్టేబుల్), వీరయ్య (హెడ్ కానిస్టేబుల్), సైదులు (కానిస్టేబుల్), హాలియా పోలీస్ స్టేషన్: శ్రీనివాస్ (హెడ్ కానిస్టేబుల్), యాదయ్య (హెడ్ కానిస్టేబుల్), హఫీజ్ పాషా (కానిస్టేబుల్), నాగరాజు (కానిస్టేబుల్), వెంకన్న (కానిస్టేబుల్) లు ఉన్నారు. ఈ సందర్భంగా హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై ప్రశాంత్ లు మాట్లాడుతూ సిబ్బంది కర్తవ్యనిబద్ధతను అభినందిస్తూ, భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.

అనాధ యాచకుడికి అన్నం ఫౌండేషన్ అంత్యక్రియలు

ఖమ్మం, (జనంసాక్షి) :
ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ పరిధిలోని బొమ్మన సెంటర్ వద్ద నివసిస్తూ యాచకుడిగా జీవనం సాగిస్తున్న బొల్లం మల్లయ్య (50) అనారోగ్యంతో కిందపడిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సాయంతో అతడిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లయ్య మృతి చెందాడు. మృతుడికి బంధువులు ఉన్నప్పటికీ ఎవరూ ముందుకు రాకపోవడంతో, పోలీసులు మృతదేహాన్ని అనాథగా పరిగణించారు. అనంతరం అంత్యక్రియల నిర్వహణ కోసం అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అన్నం ఫౌండేషన్ సభ్యులు స్పందించి, వన్‌టౌన్ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో మార్చురీ నుండి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని తెల్ల వస్త్రంలో చుట్టి పూలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలంటూ
కోదాడ ఖమ్మం రహదారిపై ధర్నా
ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

కోదాడ టౌన్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)
కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు,రైతు సంఘాల నాయకులు,రైతులు శనివారం తమ్మర వద్ద కోదాడ,ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతలు కోసి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి చాలా రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు.ఒక పక్కన కమిషన్ ఏజెంట్లు,దళారులు,మిల్లర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.రహదారిపై ధర్నా చేయడంతో ప్రయాణికులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ,దొడ్డ వెంకటయ్య,రైతులు కమతం రాజేశ్వరరావు,వీరేపల్లి కృష్ణమూర్తి,బొమ్మ కంటి వీరబాబు,బైరాబోయిన వెంకటేశ్వర్లు,చిట్టిబాబు,కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"దళిత రత్న" అవార్డు గ్రహీత
కోటపాటి రుక్మారావుకు సన్మానం

ఖమ్మం, (జనంసాక్షి) :
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా బిసి అభివృద్ధి అధికారి శ్రీమతి జి. జ్యోతి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, రుక్మారావు దళితరత్న అవార్డు పొందటం మనందరికీ గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యార్థుల చదువుపట్ల వారి బాగోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అందరు కూడా మంచి పేరు సంపాదించు కోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, టౌన్ సభ్యుడు కె. పవన్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేసమ్మ, వెంగళరావు, ఎస్సీ వెల్ఫేర్ సూపరింటెం డెంట్ శ్రీనివాస్ వెక్కిరాల, ఎం.డి. రహీమొద్దిన్, బీసీ వెల్ఫేర్ సూపరింటెం డెంట్ ఎం. చంద్రశేఖర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, కె. నరేందర్ రెడ్డి, ఆర్. నాగరాజు, క్లాస్-ఎఎ కార్యదర్శి వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగులు రాకేష్, ఎం.డి. ఫాతిమా, ఆర్. రామదేవి, ఎం. విజయ లక్ష్మి, టి. వెంకటేశ్వర్లు, ఎస్. రవి కిరణ్, రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, బిసి వెల్ఫేర్ ఉద్యోగులు రాజిత, శారద, శ్రావంతి, ఎల్. వెంకటేశ్వర్లు, హరీష్, మైనారిటీ ఉద్యోగులు పాషా తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వపరంగా కొనుగోళ్లు చేపడుతాం

కల్లూరు ఏప్రిల్ 11(జనం సాక్షి)
మండలంలో రై తులు రబి సీజన్లో సాగుచేసిన వరి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేపడతామని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎర్రబోయినపల్లి పెద్ద కోరుకొండీ గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలు మండల వ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటించి రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో మద్దతుకు అమ్ముకొని ఆర్థికంగా లాభం పొందాలని సూచించారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పోట్రూ అర్జున్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, డీసీఎంఎస్ సూపర్వైజర్ వినోద్ కుమార్, గ్రామ సర్పంచ్ దేవరపు నాగమణి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, మాదిరాజ్ అన్నం రాజు, మచ్చ వెంకటేశ్వరరావు, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు కాంగ్రెస్ నాయకులు వ్యాసా శ్రీకాంత్ యాదవ్ శీలం కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా గుట్టు రట్టు..
నలుగురు అరెస్ట్

మేళ్ళచెర్వు (జనంసాక్షి)

మేళ్లచెరువు గ్రామ పరిసరలలో గంజాయిని విక్రయిస్తున్న ముఠాను పట్టుకోవడంలో మేళ్లచెరువు పోలీసులు ఆకచక్యతను ప్రదర్శించారు . మేళ్లచెరువు పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి పరమేష్ వివరాలను వెల్లడించారు.తీమేళ్లచెరువు గ్రామ శివారులోని వెంకటరామాపురం జంక్షన్ వద్ద గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఎస్ఐ పరమేష్ తన సిబ్బంది కలిసి మేళ్లచెరువులోని వెంకట రామాపురం జంక్షన్ వద్ద నలుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని విచారించగా వారు భయంతో ఇందులో గంజాయి ఉందని సమాధానం చెప్పినారు అని అన్నారు. వారి వద్ద1.500 గంజాయి లభించింది. అదుపులోకి తీసుకున్న వారిలో గుండ్రోత్ వెంకట్ శ్రీహర్ష వయసు 23 సంవత్సరాలు, పందిరి నరసింహారావు వయసు 35సంవత్సరాలు,తుపాకుల ఉపేందర్ వయసు 26 సంవత్సరాలు,కామల్ల శ్రీనివాస్ వయసు 30 సంవత్సరాలు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయి వారి వద్ద ఉన్న బజాజ్ సిటి 110 నెంబర్ గల బైకు ను సీజ్ చేసి మాదకద్రవ్యాల చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని వెల్లడించారు .

టీవీఎస్ బైక్స్ అమ్మకాల్లో అగ్రభాగాన నిలవడం అభినందనీయం

సూర్యాపేట(జనంసాక్షి):
టీవీఎస్ మోటార్ సైకిల్ అమ్మకాల్లో తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట లక్ష్మీ సాయి టీవీఎస్ షోరూం 2025-26 సంవత్సరములో మార్కెట్ షేర్ గైన్ లో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు.శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని లక్ష్మీ సాయి టీవీఎస్ షో రూమ్ లో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో ప్రజల అభిరుచులకు అనుగుణంగా మోటార్ సైకిల్ లను అందించడంతోపాటు ఉత్తమమైన మైలేజ్ వాహనాలను లక్ష్మీ సాయి టీవీఎస్ షోరూం నిర్వాహకులు అందిస్తున్నారని అన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల్లో సైతం అత్యుత్తమమైన వాహనాలను టీవీఎస్ వారు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. మోటార్ సైకిల్ విక్రయాల్లో లక్ష్మి సాయి టీవీఎస్ షోరూం సూర్యాపేట ఆర్టీఏలో 3.9శాతం మార్కెట్ షేర్ గైన్ సాధించడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు కర్నాటి నాగేశ్వరరావు, టెరిటరీ మేనేజర్ రవితేజ, సేల్స్ జిఎం శివ, నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, కక్కిరేణి చంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు రాచకొండ శ్రీనివాస్, పడిదల రవి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 11 (జనంసాక్షి) సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆయన సమాజ సంస్కరణల పట్ల చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఈ తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ శ్రీమతి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, మల్లారెడ్డిగూడెం సర్పంచ్ అన్నం మల్లేష్ గారు, కొత్తగూడెం సర్పంచ్ బీరయ్య గారు, అల్లం దేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గారు, పుట్టపాక సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ గారు, సర్వేల్ సర్పంచ్ చిలక రాజు చందన రాజు గారు, బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నరసింహ,మాజీ ఎంపిటిసి బచ్చనగౌని గాలయ్య సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా సభ్యులు కత్తుల లక్ష్మయ్య, ఉప సర్పంచ్లు ఎలిజాల శీను, బండమీది కిరణ్, వార్డు సభ్యులు అమరేందర్, బల్గురి శివ,గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి, బిజెపి జిల్లా నాయకులు సురపల్లి శివాజీ, బీసీ సాధన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల వెంకటేష్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకని నరేందర్ ,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సాయి, పద్మశాలి సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్ , అఖిల భారత గౌడ సంఘం నాయకులు సూర్వి లింగస్వామి, గుండు లింగస్వామి, గుండు రాజు , బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగోని రాజు,బీసీ యువజన సంఘం నాయకులు శ్రీకాంత్ సుర్వి, బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్త భాను,యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడు

నవీన్ కొల్లూరు, టిఆర్ఎస్ యూత్ నాయకుడు పానుబోతు తరుణ్ నాయక్, ఉప్పల అంజయ్య, పల్లె గోపాల్ రెడ్డి, ఈద మల్లయ్య, ఎర్రోళ్ల లింగయ్య, బద్దుల యాదగిరి,చిలువేరు శంకర్ ,చిలువేరు సైదులు, బద్దుల మురళి, పల్సం శివ, గాజుల సురేష్ ,గాదె సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని బీసీ యువజన సంఘం తరపున విజ్ఞప్తి చేయగా, స్థానిక సర్పంచ్ శ్రీమతి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సానుకూలంగా స్పందించి, స్థలం కేటాయించేందుకు ముందుకు రావడం హర్షణీయ విషయం. ఈ నిర్ణయం స్థానిక ప్రజలలో ఆనందాన్ని కలిగించింది. చివరగా, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీసీ సంక్షేమ మరియు యువజన సంఘం కట్టుబడి పనిచేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు.

ముత్తిరెడ్డిగూడెంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

ఘన నివాళులర్పించిన సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్, వివిధ పార్టీల నాయకులు

మోటకొండూరు, ఏప్రిల్ 11 (జనంసాక్షి):
సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అక్షర జ్ఞానంతోనే సామాజిక మార్పు సాధ్యమని పూలే నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,బీసీ నాయకులు పన్నీరు భరత్, గంధమల్ల పాండు, రాజబొయిన శ్రీకాంత్, మంచాల మత్స్యగిరి, మంచాల సత్యనారాయణ, ఆడెపు సోములు, చిట్టిగల్ల ఉప్పలయ్య, నీల పెద్ది రాజు, పంతుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు: అరూరి నరేష్

మాడుగులపల్లి, ఏప్రిల్ 11(జనంసాక్షి):
మండల కేంద్రమైన మాడుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామాజిక విప్లవకారుడు, బహుజన వైతాళికుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు స్థానిక సర్పంచ్ అరూరి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అణ గారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంస్కర్త పూలే అని కొని యాడారు. నేటి సమాజంలో మనం అనుభవిస్తున్న విద్యా ఫలాలు ఆయన వేసిన పునాది అని, ముఖ్యంగా మహిళా విద్య కోసం ఆయన పడ్డ శ్రమ చిర స్మరణీయమని గుర్తు చేశారు సామాజిక చైతన్యం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామానికి చెందిన మహిళలు పాల్గొని పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు.

కొండమల్లేపల్లి మండల పరిధిలోగల దోనియాల గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

బహుజన మేధావి మహనీయులు జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేదరి ప్రసాద్, మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య, ఇరిగి సహదేవులు, వరికుప్పల వెంకన్న, అందుగుల జంగయ్య, కుర్రెడ్డి శ్రీను, దాసరి సత్యనారాయణ, ఇడమోని సైదులు, దాసరి యాదగిరి, దాసరి కృష్ణయ్య, గుండాల కొండలు, ఇడమోని యాదగిరి, బాతుక రామకృష్ణ, బత్తుల సతీశ్, గుండాల నరసింహ, మేకల మహేష్, గుండాల శ్రీను, గుండాల సందీప్, సందె రాములు, బోడ యాదయ్య, గుండాల మల్లేశ్, బోడ నిరంజన్, దాసరి గిరి, పీట్ల ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి.

సమాజ మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు పూలే

వలిగొండ, ఏప్రిల్ 11 (జనంసాక్షి)
సమాజ మార్పు కోసం తన జీవితాంతం కృషిచేసిన గొప్ప సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పలువురు అన్నారు. వలిగొండ మండల కేంద్రంలోని బిసి,సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మా పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే తన చిన్నతనంలో కుల వివక్షతను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు బత్తినిసహదేవ్, కంకల కిష్టయ్య , మస్కు నరసింహ,చిలుగురి సత్తిరెడ్డి, కొండపర్తి బాలా చారి,ఎలగందుల అంజయ్య,కాసుల వెంకన్న,కూర శ్రీనివాస్, పల్లెర్ల సుధాకర్,దుబ్బ లింగం, నానాచర్ల రమేష్,రాపోలు పవన్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ఎమ్మెల్యే బత్తుల

జనంసాక్షి, మిర్యాలగూడ :
అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీ విద్యకు మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ క్యాంపు కార్యాలయం, మిర్యాలగూడ బీసీ జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే కేవలం ఒక వ్యక్తి కాదని గొప్ప ఆలోచన శక్తి అని, అంటరానితనం కుల వివక్ష వంటి సామాజిక రుగ్మతలు పట్టిపీడిస్తున్న కాలంలో అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవాన్ని అందిచిన వ్యక్తి అని అన్నారు. విద్య మనిషి యొక్క వివేకాన్ని పెంచుతుందని గ్రహించి భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి పాఠశాలను ప్రారంభించి బాలికల విద్యకు నాంది పలికిన వ్యక్తి పూలే అని కొనియాడారు . పూలే ఆశయాలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ కౌన్సిలర్స్ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

మాడుగులపల్లి, ఏప్రిల్ 11(జనంసాక్షి):
మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు,సిబ్బంది ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు కులవివక్ష లేని సమాజం కోసం ఆయన అహర్నిశలు శ్రమించారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు చదువు ద్వారానే సామాజిక మార్పు అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గిర్దవర్ సత్యనారాయణ, రికార్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, జూనియర్ అసిస్టెంట్లు ఉపేందర్, జానయ్య, రవితేజ, జిపిఓలు పెద్దమాం శ్రీనివాస్, ప్రశాంత్, సతీష్, రవి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికకు రిఫ్రిజిరేటర్ అందజేత

పరకాల మాధవి రెడ్డి జ్ఞాపకార్థం

నూతనకల్ ఏప్రిల్ 11(జనంసాక్షి)
మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వున్నా రైతు వేదికకు పరకాల ధర్మారెడ్డి సతీమణి మాధవి మొదటి వర్ధంతి సందర్భంగా వాటర్ రిఫ్రిజిరేటర్ అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య పరకాల ధర్మారెడ్డి కుమారుడు వేదాంశ్ రెడ్డి కుమార్తె అస్మిత రెడ్డి పాల్గొనడం.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామరావుతో కలిసి పాల్గొని, జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయులు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని అన్నారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ కుల వివక్ష లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ విద్యను పొందాలని మహాత్మా జ్యోతి రావు పూలే బోధించిన సిద్ధాంతాలని తెలిపారు ఆ కాలంలోనే మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి అపారమని గుర్తుచేశారు. పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి ఆశయాలను మరోసారి స్మరించుకొని, మంచి సమాజ నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, డీఎస్పీ ప్రసన్న కుమార్, డిటిడిఓ శంకర్, డిఎంఓ నాగేశ్వర శర్మ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహులు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి కొల్లి లత, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, వసంత సత్యనారాయణ పిల్లై, చల్లమల్ల నరసింహ, వై.వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, తలమల హసేన్, నిద్ర సంపత్, వెంకటేశ్వర్లు, బంటు కృష్ణ, బెల్లంకొండ రామ్మూర్తి, శ్రీకాంత్, జీడి బిక్షం,మల్లికార్జున్ , కోట గోపి, యాతాకుల రాజయ్య, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి కస్తూర్బా పాఠశాలలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

మాడుగులపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పాఠశాల సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారుఅనంతరం పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ అజ్ఞానపు చీకట్లను చీల్చుకుంటూ వచ్చిన ఉషోదయం జ్యోతిరావు పూలే అని కొనియాడారు అక్షరాన్ని ఆయుధంగా మార్చిన సామాజిక విప్లవకారుడు ఆయనని స్త్రీ విద్యకు ప్రాణం పోసి సావిత్రిబాయి పూలేను సరస్వతిగా మార్చిన దీర్ఘదర్శి అని ప్రశంసించారు కుల వివక్ష కోటలను కూల్చిన సమసమాజ నిర్మాత పూలే అని, కులాల కన్నా సమానత్వం గొప్పదని ఆయన ఆనాడే పోరాడారని గుర్తు చేశారు చదువు లేని బతుకు చుక్కాని లేని నావ వంటిది అని పూలే హెచ్చరించారని, ఆయన ఆశయాలను విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలే సమానత్వ సమాజానికి మార్గదర్శి యాదగిరిగుట్ట డిపోలో ఘనంగా జయంతి వేడుకలు

భువనగిరి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట డిపోలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్), అసిస్టెంట్ ఇంజనీర్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట డిపో ఃఅ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఃఅ నాయకులు జగన్, లవయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే

మండల కేంద్రంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

నూతనకల్ ఏప్రిల్ 11(జనంసాక్షి) మండల కేంద్రములోని నూతనకల్ దంతాలపల్లి మెయిన్ రోడ్డు అంబేద్కర్ చౌరస్తా దగ్గర మహత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శనివారం పూలే విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎస్సై రావుల నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఎంతోమంది మహిళలకు విద్యను అందించారు. ఇంతటి గొప్ప మహనీయుడి పేరుమీద రెండు తెలుగు రాష్ట్రాలలో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలను స్థాపించడం జరిగింది కావున నూతనకల్ మండల కేంద్రంలో పూలే విగ్ర ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాన్ని పెట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు ఈ కార్యక్రమంలో పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు, ఎస్సై రావుల నాగరాజు జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపేల్లి వీరన్న మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్, నకిరకంటి వెంకన్న, మాజీ సర్పంచ్ ఉప్పుల పాపయ్య యాదవ్,తోనుకునూరి సైదులు గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య, మద్దెల సురేందర్ గౌడ్,లింగాల రామచంద్రయ్య, మడ్డి లింగయ్య గౌడ్ ,వేల్పుల వెంకటమల్లు యాదవ్ సర్పంచ్ జటంగి నాగలక్ష్మిగణేష్ యువ నాయకులు పసుల అశోక్ యాదవ్, ఇరుగు కిరణ్, బొల్క సైదులు యాదవ్, బంటు బద్రి, మూడ్ మోహన్ నాయక్ ,బండపల్లి మహేష్,బొల్లేపల్లి సాయి, నకిరేకంటి మధు, వార్డ్ మెంబర్లు శ్రీకాంత్, మధు, తోణుకునూరి మధు ,మున్న వేంకటేష్, దేశపంగు మురళి తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఎదిగితేనే దేశం అభివృద్ధి

భువనగిరిలో పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ఒక వర్గం మాత్రమే కాదు అందరూ అభివృద్ధి చెందాలని, అదే నిజమైన ప్రగతి అని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు ఎదిగితేనే దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి భారత్ చేరుకోవాలంటే సమాన అవకాశాలు, సామాజిక మార్పు అవసరమని అభిప్రాయపడ్డారు. మహాత్మ జ్యోతిరావు పూలే విద్యా ప్రాధాన్యతను ముందుగానే గ్రహించి తన సతీమణి సావిత్రిబాయికి విద్యాబోధ చేసి ఆమెను తొలి మహిళా గురువుగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. అంతేకాకుండా, ఆమెతో కలిసి పాఠశాలలను స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు విద్య అందించేందుకు కృషి చేశారని వివరించారు. పూలే ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.